మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 176    బుధవారం    24 - 12 - 2025    పేజీలు: 8    వెల: 4

## ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలి



3లో..



## జాతీయ భద్రతలో ప్రజలే బలమైన కవచం

- ఇంటెలిజెన్స్ బ్యూరో శతాబ్ది ఉపన్యాసంలో స్పష్టమైన సందేశం
- ప్రజాకేంద్రీకృత భద్రతే దేశ బలానికి పునాది
- అప్రమత్త పౌరులే ప్రభుత్వానికి అప్రతిహత మద్దతు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

మన గళం, న్యూఢిల్లీ : న్యూఢిల్లీలో నిర్వహించిన ఇంటెలిజెన్స్ బ్యూరో శతాబ్ది ఎండౌమెంట్ ఉపన్యాసంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ భద్రతపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాకేంద్రీకృత జాతీయ భద్రత, సమాజ భాగస్వామ్యంతో వికసిత్ భారత్ నిర్మాణం అనే అంశంపై ఆమె మాట్లాడారు. జాతీయ భద్రత ప్రభుత్వ సంస్థల బాధ్యతకే పరిమితం కాదని, ప్రజల

2 లో..

## శ్రీలంకకు భారత్ పూర్తి అండ



- కేంద్ర మంత్రి జయశంకర్‌తో శ్రీలంక మంత్రుల కీలక భేటీ

మన గళం, న్యూఢిల్లీ : డిట్‌వా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన శ్రీలంక పునరుద్ధరణ, పునర్నిర్మాణానికి భారత్ పూర్తి స్థాయిలో మద్దతుగా నిలుస్తుందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్ స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన భేటీలో శ్రీలంక విదేశాంగ మంత్రి విజిత హేరత్‌తో పాటు ఆరోగ్య, కార్మిక, ఉప ఆర్థిక, ఉప పర్యాటక శాఖలకు చెందిన మంత్రులతో జయశంకర్ విస్తృతంగా చర్చలు జరిపారు. డిట్‌వా తుఫాను అనంతరం శ్రీలంకలో ఏర్పడిన పరిస్థితులు, ప్రజలు

2 లో..




### గ్లోబల్ విమానయానంలో భారత్ ప్రభావం

## మరింత బలోపేతం

- ఐకావోలో భారత పాత్రపై కేంద్ర మంత్రి రా మోహన్ నాయుడు సమీక్ష

మన గళం, న్యూఢిల్లీ : అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ చేపడుతున్న 'ఏ దేశమూ వెనుకబడకూడదు' కార్యక్రమానికి భారత్ అందిస్తున్న మద్దతు, అలాగే గ్లోబల్ విమానయాన వేదికలు మరియు విస్తృత విమానయాన వ్యవస్థలో భారత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాం మోహన్ నాయుడు సమగ్ర సమీక్ష నిర్వహించారు. అంతర్జాతీయ విమానయాన రంగంలో భారత్ పాత్ర రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ సమీక్షకు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ

2 లో..

## గౌరు చరితారెడ్డికి అభినందనల వెల్లువ



మనగళం, కల్లూరు : పాణ్యం ఎమ్మెల్యే, వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలిగా ఎంపికైన నేపథ్యంలో నాయకులు, అభిమానులు, స్నేహితులు తరలివచ్చి అభినందనలు తెలుపుతున్నారు. ఈ మేరకు మంగళవారం గౌరు చరితారెడ్డి స్థానిక నివాసంలో ఉమ్మడి కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల సుమన్ టీవీ ఉపాధ్యక్షుడు మధుసూధన్ రావు, రిపోర్టర్ కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. గౌరు చరితారెడ్డికి బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందించారు.

## హిందువులపై దాడులను ఖండించండి

- విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి - బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులకు నిరసన


మనగళం, కర్నూలు సిటీ : హిందులపై దాడులను ప్రతిఒక్కరూ ఖండించాలని విశ్వ హిందూ పరిషత్ దక్షిణాంధ్ర రాష్ట్ర అధ్యక్షులు నంది రెడ్డి సాయిరెడ్డి పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ , దుర్గా వాహిని ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో అధికార మార్పు జరిగిన తరువాత ఇస్లామిక్ జిహాదీ కార్యకలాపాలు నిరంతరం పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ దేవాలయాలు, వ్యాపార కేంద్రాలు, మహిళలు, ఆస్తులతో పాటుగా, ప్రభుత్వ హిందూ ఉద్యోగులు, జర్నలిస్టులు లక్ష్యాలుగా మారుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. హిందువులపై అమానుష వేధింపుల సంఘటనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని, ఇది కేవలం ఒక మత సమస్య మాత్రమే కాదన్నారు. ఇది మానవ హక్కుల సమస్య అని, అల్పసంఖ్యాకులపై, మానవ హక్కులపై ఈ విధమైన దాడులు చేయడం మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరం అన్నారు. దేశ విభజన సమయంలో అక్కడ 30శాతం ఉన్న హిందువులు నేడు 8శాతంగా మిగిలారని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. హిందువుల ప్రాణాలు, ఆస్తులు, భద్రతలను కాపాడాలన్నారు. విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పర్రె కోటేశ్వర రావు మాట్లాడుతూ గత వారం మేమన్సింగ్ జిల్లా భాలుకా ప్రాంతంలో జరిగిన ఒక సంఘటన మొత్తం మానవత్వాన్నే సిగ్గుపడేలా చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ హిందూ కార్మికుడు దీపు చంద్రదాస్ పై దైవనింద చేశాడనే తప్పుడు ఆరోపణలు మోపారని



ఆరోపించారు. దీపు చంద్రదాస్ దేవుడు ఒక్కరే, కానీ ఆయనకు వివిధ పేర్లు ఉన్నాయని అన్నాడు. ఆ మాటల్లో ఖురాన్, ఇస్లాం లేదా అల్లారు సంబంధించి ఎలాంటి ప్రస్తావన, అవమానం అతను చేయలేదని, అయినప్పటికీ ఆయన దైవనిందచేశాడని యువతను రెచ్చగొట్టి జిహాదీ మూకలు భారీ గుంపుగా

2 లో..

## ఏపీ అసెంబ్లీ సెక్రటేరియట్ 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



- ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారిక విడుదల

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ సెక్రటేరియట్ రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్, డైరీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేడు అధికారికంగా ఆవిష్కరించారు. శాసనసభ కార్యకలాపాలు, ప్రజాస్వామ్య పరంపరను ప్రతిబింబించేలా రూపొందించిన ఈ క్యాలెండర్, డైరీలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్తో పాటు పలువురు అధికారులు

2 లో..



## వైకుంఠ ద్వార దర్శనానికి సాంకేతిక భద్రత

మన గళం, తిరుమల :వైకుంఠ ద్వార దర్శన సమయంలో లక్షలాది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో తిరుమల క్షేత్రం సాంకేతికంగా మరో ముందడుగు వేసింది. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే పుణ్యక్షేత్రాల్లో

2 లో..

## నెమళ్లకుంటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- దత్తత గ్రామంలో పెద్దమ్మ ఆలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, బండిఆత్మకూరు : బండిఆత్మకూరు మండల పరిధిలోని నెమళ్లకుంట గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని, ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం దత్తత గ్రామమైన నెమళ్లకుంటలో పునరుద్ధరణ పనులు పూర్తయిన పెద్దమ్మతల్లి దేవాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గతంలో నెమళ్లకుంట గ్రామంలో కలెక్టర్ పర్యటించిన సమయంలో గ్రామస్తులు పెద్దమ్మతల్లి దేవాలయ పునరుద్ధరణతోపాటు ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ నేపథ్యంలో మొదటగా పెద్దమ్మతల్లి దేవాలయ పునరుద్ధరణ పనులను పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసు



కొచ్చారు నంద్యాల జిల్లా కలెక్టర్. అదేవిధంగా గిరిజన కుటుంబాలకు అవసరమైన వంట సౌకర్యాల కల్పనలో భాగంగా సుమారు 44 గ్యాస్

2 లో..

# జాతీయ భద్రతలో ప్రజలే బలమైన కవచం




చురుకైన భాగస్వామ్యం ఉన్నప్పుడే అది మరింత బలపడుతుందని స్పష్టం చేశారు. అప్రమత్తంగా ఉన్న పౌరులు జాతీయ భద్రత కోసం పని చేసే ప్రభుత్వ సంస్థలకు అప్రతిహత మద్దతుగా నిలుస్తారని రాష్ట్రపతి పేర్కొన్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి తన చుట్టూ జరుగుతున్న పరిణామాలపై జాగ్రత్తగా ఉండటం, అనుమానాస్పద కార్యకలాపాలపై అప్రమత్తంగా స్పందించడం దేశ భద్రతను మరింత దృఢంగా చేస్తుందని ఆమె అన్నారు. భద్రత అనేది సరిహద్దుల వరకే పరిమితం కాదని, అది గ్రామం నుంచి నగరం వరకు విస్తరించిన సమిష్టి బాధ్యతగా చూడాల్సిన అవసరం ఉందని వివరించారు.

ప్రజాకేంద్రీకృత భద్రతకు జన్ భాగిదారే మూలస్తంభమని రాష్ట్రపతి స్పష్టంగా చెప్పారు. ప్రజలు ప్రభుత్వంతో కలిసి పనిచేసినప్పుడే భద్రతా వ్యవస్థలు ప్రభావవంతంగా పనిచేస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. మారుతున్న కాలంలో భద్రతా సవాళ్లు కూడా కొత్త రూపాలు దాలుస్తున్నాయని, వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సహకారం అనివార్యమని పేర్కొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో జాతీయ భద్రత కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్రపతి అన్నారు. శాంతియుతమైన, భద్రమైన వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆర్థిక పురోగతి, ఉపాధి అవకాశాలు, సాంకేతిక ముందడుగు అన్నీ భద్రతపైనే ఆధారపడి ఉంటాయని ఆమె గుర్తుచేశారు. అందుకే భద్రతను ప్రతి పౌరుడు తన వ్యక్తిగత బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తానికి, జాతీయ భద్రత అనేది ప్రభుత్వ వ్యవస్థల ఒంటరి బాధ్యత కాదని, ప్రజలు ప్రభుత్వం కలిసి నడిచే సమిష్టి ప్రయాణమని ఈ ఉపన్యాసం స్పష్టంగా తెలిపింది. అప్రమత్త పౌరులు, చైతన్య సమాజం, బలమైన సంస్థలు కలిసి ముందుకు సాగితేనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందన్న బలమైన సందేశాన్ని రాష్ట్రపతి ఈ సందర్భంగా దేశానికి అందించారు.

# హిందువులపై దాడులను ఖండించండి

వచ్చి అతన్ని క్రూరంగా కొట్టి, హింసించి, హత్య చేసారన్నారు. అక్కడి హిందువులలోనూ భయాందోళనలు సృష్టించాలనే ఉద్దేశంతో దీపు చంద్రదాస్ మృతదేహాన్ని బహిరంగ ప్రదేశంలో నగ్నంగా ఒక చెట్టుకు వేలాడదీసి పెట్రోలు పోసి దహనం చేయడం హేయమైన చర్య అన్నారు. ఈ హింసాత్మక, క్రూర సంఘటనలన్నింటి వీడియోలను సోషల్ మీడియాలో ప్రసారం చేశారు. ఈ మొత్తం ఘటన పోలీసు, పరిపాలనా అధికారుల కళ్లముందే జరిగినా, ఆపడానికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు మాళిగి భాను ప్రకాష్, ప్రతాప్ రెడ్డి, సందడి మహేశ్వర్ , గూడా సుబ్రహ్మణ్యం, గోరంట్ల రమణ, తదితరులు మాట్లాడారు. వందలాదిమంది హిందూస్థానీలు ప్రాణత్యాగం చేసి, లక్షలాదిమంది భారత సైనికులు పోరాటం చేస్తే బంగ్లాదేశ్ ఏర్పడిందని గుర్తు చేశారు. రాజకీయ అవసరాల కోసం డీప్ స్టేట్ తన కుట్రలో భాగంగా బంగ్లాదేశ్ లో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నదని విమర్శించారు. నేడు వారు కృతజ్ఞత మరిచి హిందువులపై హింసాకృత్యాలు సాగిస్తున్నా బంగ్లాదేశ్ ప్రభుత్వం మౌనం పాటిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న విషయం ప్రపంచం గుర్తించాలన్నారు. బంగ్లాదేశ్ లోని మొత్తం పరిపాలనా వ్యవస్థ పూర్తిగా ఇస్లామిక్ జిహాదీ మూకల చేతులలోకి పోతున్న విషయాన్ని కూడా గుర్తించాలన్నారు. ఇలాంటి క్రూర జిహాదీ హింసను, పరిపాలనా నిర్లక్ష్యాన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు. అక్కడి హిందువులపై జరుగుచున్న హింసను అరికట్టి, ఈ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోవైపు అక్రమ చొరబాట్లు ద్వారా భారత్ లోకి బంగ్లాదేశ్ రోహింగ్యాలను పంపుతుందని ఆరోపించారు. భారత్ లో ఉన్న అక్రమ చొరబాటు దారులను వెంటనే వారి దేశాలకు తరిమి వేయాలన్నారు. దీనికోసం కట్టుదిట్టమైన చట్టాలు మన దేశంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అంతర్జాతీయ సమాజం తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువులకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మత స్వేచ్ఛను, మానవ హక్కులను గౌరవించాలన్నారు. ఈ అన్యాయాలపై ప్రపంచం నోరు మెదపకపోతే రేపు మరింత ఘోరమైన పరిణామాలు ఎదురవుతాయని, బంగ్లాదేశ్ లో హిందువుల రక్షణ కోసం విశ్వ హిందూ పరిషత్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడుతుందన్నారు. తద్వారా అంతర్జాతీయ సమాజంపై ఒత్తిడి తెచ్చి బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలను ఆపేలా చూడాలన్నారు. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా హిందువుల హక్కుల పరిరక్షణకు మన నిరసన గళం వినిపిద్దాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, దుర్గా వాహిని, మాతృ శక్తి, సేవికాసమితి ,భారతీయ జనతా పార్టీ, హిందూ చైతన్య వేదిక, ఇంకా వివిధ క్షేత్ర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెమళ్లకుంటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా





స్టవ్‌లు, సిలిండర్లను కలెక్టర్ అందజేశారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. దత్తత తీసుకున్న నెమళ్లకుంట గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లు మంజూరు చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరగా, అర్హత ప్రమాణాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రవికుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ నాగరాజు, తసీల్దార్, ఎంపీడీవో తదితరులు ఉన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనానికి సాంకేతిక భద్రత

ఒకటైన తిరుమలలో, భక్తుల భద్రత, సౌకర్యం, దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థను ప్రవేశపెట్టారు.ఈ ఆధునిక వ్యవస్థ భక్తుల గుంపుల కదలికలను ముందుగానే అంచనా వేసి, ఎక్కడ ఎక్కువ రద్దీ ఏర్పడే అవకాశం ఉందో అధికారులకు సమాచారం అందిస్తుంది. దాని ఆధారంగా క్యూ లైన్ల మార్గదర్శనం, ప్రవేశ నిష్క్రమణ మార్గాల నియంత్రణ, అవసరమైన చోట అదనపు భద్రతా ఏర్పాట్లు చేపట్టే అవకాశం లభిస్తుంది. దీంతో అకస్మాత్తుగా రద్దీ పెరిగి ఇబ్బందులు తలెత్తే పరిస్థితులను ముందే నివారించవచ్చు.వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా వృద్ధులు, మహిళలు, పిల్లలు గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితులు గతంలో కనిపించేవి. ఇప్పుడు ఈ సాంకేతిక వ్యవస్థ ద్వారా భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నారు. క్యూల్లో క్రమబద్ధత, నడకలో సౌలభ్యం, భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడనున్నాయి.భక్తుల సంఖ్యను సమర్థవంతంగా నిర్వహించగలిగితేనే దర్శనం శాంతియుతంగా సాగుతుందని ఆలయ అధికారులు భావిస్తున్నారు. అందుకే సంప్రదాయ విశ్వాసాలకు భంగం కలగకుండా, సాంకేతికతను సేవకుడిగా మలచుకునే ప్రయత్నంగా ఈ వ్యవస్థను అమలు చేస్తున్నారు. భక్తుల అనుభవం మెరుగుపడటమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నారు.మొత్తానికి, వైకుంఠ ద్వార దర్శనం సందర్భంగా తిరుమలలో అమలు చేస్తున్న ఈ కృత్రిమ మేధ ఆధారిత



గుంపుల నిర్వహణ విధానం భక్తులకు వేగవంతమైన, భద్రమైన, సౌకర్యవంతమైన దర్శనాన్ని అందించనున్నదిగా భావిస్తున్నారు. సంప్రదాయం సాంకేతికత సమన్వయానికి ఇది ఒక మంచి ఉదాహరణగా నిలవనుంది.

# శ్రీలంకకు భారత్ పూర్తి అండ



ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయంతో పాటు దీర్ఘకాలిక పునర్నిర్మాణ చర్యలు ఎంత కీలకమో జయశంకర్ వివరించారు. మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, ఆరోగ్య సేవల బలోపేతం, ఉపాధి అవకాశాల పునఃసృష్టి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీలంకకు భారత్ ఇప్పటికే ప్రకటించిన పునర్నిర్మాణ సహాయ ప్యాకేజీ అమలు తీరుపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగింది. సహాయాన్ని వేగంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేసే విధానాలపై ఇరుదేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. అవసరమైతే అదనపు సహాయ చర్యలను కూడా పరిశీలిస్తామని జయశంకర్ హామీ ఇచ్చారు.

పొరుగుదేశాల పట్ల మానవీయ దృక్పథంతో ముందుకు సాగడం భారత్ విదేశాంగ విధానంలో కీలక భాగమని జయశంకర్ స్పష్టం చేశారు. కష్టకాలంలో శ్రీలంకకు అండగా నిలవడం భారత్ బాధ్యతగా భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ భేటీ ద్వారా భారత్%-%శ్రీలంకల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడినట్లు స్పష్టమైంది.


మొత్తానికి, డిట్‌వా తుఫాను తర్వాత శ్రీలంకను తిరిగి నిలబెట్టేందుకు భారత్ సంపూర్ణ సహకారం అందిస్తుందన్న సందేశం కేంద్ర మంత్రి జయశంకర్ మాటల ద్వారా మరోసారి స్పష్టంగా వెలువడింది. పునరుద్ధరణ చర్యలు విజయవంతంగా అమలయ్యేలా ఇరుదేశాలు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

# గ్లోబల్ విమానయానంలో భారత్ ప్రభావం మరింత బలోపేతం

నాయకత్వంలో భారత విమానయాన రంగం ప్రపంచవ్యాప్తంగా విశేష గుర్తింపును సాధించిందని మంత్రి పేర్కొన్నారు. అత్యధిక మాండేట్‌తో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కౌన్సిల్‌కు భారత్ మళ్లీ ఎన్నిక కావడం, దేశంపై ప్రపంచానికి ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఇది భారత విమానయాన విధానాలపై గ్లోబల్ స్థాయిలో ఏర్పడిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.

ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న విమానయాన మార్కెట్‌గా భారత్ నిలుస్తోందని, ఈ క్రమంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక, విధానపరమైన సహకారం అందిస్తూ కీలక భాగస్వామిగా ముందుకు సాగుతోందని మంత్రి వివరించారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ నిర్దేశించిన ప్రమాణాలు, సిఫార్సు చేసిన ఆచరణల సమన్వయంలో భారత్ చురుకైన పాత్ర పోషిస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా విమానయాన భద్రత, సామర్థ్యం మరింత బలోపేతమవుతోందని అభిప్రాయపడ్డారు. 'సహభాగిత' ప్రాజెక్ట్ ద్వారా గ్లోబల్ సామర్థ్యవృద్ధి, జ్ఞాన పరస్పర వినిమయ కార్యక్రమాల్లో భారత విమానయాన రంగానికి చెందిన వాటాదారుల భాగస్వామ్యాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారత అనుభవం ఇతర దేశాలకు చేరడంతో పాటు, అంతర్జాతీయ ఉత్తమ ఆచరణలు దేశంలోకి వస్తున్నాయని చెప్పారు. మొత్తానికి, గ్లోబల్ విమానయాన రంగంలో భారత్ కేవలం వేగంగా ఎదుగుతున్న మార్కెట్‌గా మాత్రమే కాకుండా, విధాన రూపకల్పనలో దిశానిర్దేశం చేసే శక్తిగా ఎదుగుతోందని కేంద్ర మంత్రి రామోహన్ నాయుడు స్పష్టం చేశారు. ప్రపంచ విమానయాన భవిష్యత్తు నిర్మాణంలో భారత్ కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

# ఏపీ అసెంబ్లీ సెక్రటేరియట్ 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



పాల్గొన్నారు. శాసనసభ వ్యవస్థ పనితీరు మరింత సమర్థవంతంగా సాగేందుకు ఈ డైరీ ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. శాసనసభ సెక్రటేరియట్ ప్రతి సంవత్సరం రూపొందించే క్యాలెండర్, డైరీలు ప్రజాప్రతినిధులు, అధికారులకు దినచర్యలో కీలక మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ముఖ్యమైన శాసనసభా తేదీలు, సమావేశాల సమాచారం, పరిపాలనకు సంబంధించిన అంశాలను సమగ్రంగా పొందుపరచడం ద్వారా ఈ ప్రచురణలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది.ఈ సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి శాసనసభ పాత్ర కీలకమని, శాసనసభ కార్యకలాపాలు మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా సాగాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. శాసనసభ సెక్రటేరియట్ రూపొందించిన ఈ క్యాలెండర్, డైరీలు ఆ దిశగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు.మొత్తానికి, 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణతో శాసనసభ సెక్రటేరియట్ పనితీరుకు మరో ముందడుగు పడిందని, ప్రజాస్వామ్య పరంపరకు ఇది మరో గుర్తింపుగా నిలుస్తుందని కార్యక్రమంలో పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

బుధవారం
24 - 12 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించాలి

- హౌసింగ్ లే ఔట్ లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి
- ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు రాకూడదు
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు సిటీ : గ్రామాల్లో తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి చెత్త ను సేకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రాలయం మండలం కేంద్రంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఈ సందర్భంగా రామచంద్ర నగర్ కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి విద్యుత్ దీపాల సదుపాయాలపై కాలనీ వాసులతో ఆరా తీశారు. అనంతరం హౌసింగ్ లే ఔట్ ను పరిశీలించి, లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇంటింటి కీ వచ్చి చెత్త సేకరిస్తున్నారా, తాగునీటి సరఫరా ఎలా ఉంది, వీధి దీపాలు ఉన్నాయా అని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తెల్లవారుజామునే ఇంటింటికి వచ్చి పారిశుద్ధ్య సిబ్బంది చెత్త సేకరిస్తున్నారని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వారికి అందిస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు. అదే విధంగా తాగు నీటి సమస్య, వీధి దీపాల సమస్యలు లేవని కాలనీ వాసులు కలెక్టర్ కి తెలియచేశారు. కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా, తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న హౌసింగ్ లే అవుట్ ను పరిశీలిస్తూ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లేఔట్ లో నివాసం ఉన్న వారిని ఆరా తీశారు. తాగు నీటి సమస్య ఉందని, స్ట్రీట్ లైట్ లు, రోడ్డు వేయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు వేయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. త్వరితగతిన త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని, రెండు రోజుల్లో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిపిఓ ను, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. హౌసింగ్ అంశంపై ప్రజల నుంచి పాజిటివ్ ఫీడ్‌బ్యాక్ రావాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజినీర్ లను, ఎంపిడిఓ ను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రిజిస్టర్ లు మెయింటైన్ చేసి ఏ దశలో ఎంత డబ్బు జమ అయింది? సిమెంట్ కి ఎంత, స్టీల్ కి ఎంత డబ్బు జమ అయింది? అనే వివరాలను రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత లబ్ధిదారులతో సంతకం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ అధికారి, డి పి ఓ భాస్కర్, ఆదోని ఆర్డీఓ కార్యాలయం పరిపాలన అధికారి వసుంధర దేవి, మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- పదవ తరగతిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలి
- డ్రాప్ అవుట్ లు ఉండకూడదు
- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




మనగళం, కర్నూలు సిటీ : పదవ తరగతి లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఆరా తీశారు. మొత్తం 918 మంది పదవ తరగతి విద్యార్థులు చదువుతుండగా, 24 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్ అయినట్లు ఉపాధ్యాయులు కలెక్టర్ కు వివరించారు. వలస వెళ్లిన 24 మంది విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించి, వారు తప్పనిసరిగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత కోసం రూపొందించిన "వంద రోజుల ప్రణాళిక" అమలుపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. విద్యార్థుల్లో అభ్యసన లోపాలను గుర్తించి, వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచికరమైన, పోషక విలువలు కలిగిన మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భోజన పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూసి పరిశీలించారు. భోజనం తయారీ సమయంలో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, మంత్రాలయం నియోజకవర్గ మండల స్పెషల్ అధికారి, డి పి ఓ భాస్కర్, మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆదోని ఆర్డీఓ కార్యాలయం పరిపాలన అధికారి వసుంధర దేవి, మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ నూర్జహాన్, ఎంఈఓ రాగన్న, మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే లో కర్నూల్ జిల్లాకు పతకాలు

మనగళం, కర్నూలు సిటీ : ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని ఇండోర్ లో జరిగిన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో జిల్లాకు చెందిన యువన్ సాయి, ఆర్సియా పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వెంకటరమణ కాలనీలోని జె కె కరాటే అండ్ బాక్సింగ్ అకాడమీలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో పి విజయకుమార్, ఒలంపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పి సునీల్ కుమార్ హాజరయ్యారు. క్రీడాకారులకు ప్రశంసా పత్రాలతో పాటు మెడల్స్ ను బహూరించి అభినందించారు. రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో యువన్ సాయి బంగారు పతకం సాధించి జాతీయస్థాయి కి ఎంపిక అభినందనీయమన్నారు. అలాగే అర్షియా రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్కూల్ గేమ్స్ కరాటే పోటీల్లో అర్షియ బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు అకాడమీ ఇన్చార్జ్ మాస్టర్ జగదీష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కరాటే సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్, సీనియర్ కరాటే మాస్టర్ ఆరిఫ్ హుస్సేన్, గౌస్ బాషా, డేవిడ్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# గొప్ప రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు



మనగళం, కర్నూలు సిటీ : భారత దేశంలో సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించిన గొప్ప రాజనీతిజ్ఞుడు దివంగత ప్రధాని పీవీ నరసింహారావు అని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు పేర్కొన్నారు. పీవీ నరసింహారావు 21 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన హయాంలో భూసంస్కరణల చట్టం అమలు చేసి వందలాది ఎకరాలు కలిగివున్న భూస్వాముల నుంచి భూములను ఒకే చట్టం ద్వారా ప్రభుత్వం స్వాధీనం చేసుకునేట్టు చేశారని గుర్తు చేశారు. భూస్వాముల ఆగ్రహావేశాలను లెక్కచేయకుండా భూసేకరణ చట్టం పకడ్బందీగా అమలు చేసిన ధైర్యశాలి పీవీ అని కొనియాడారు. భూస్వాముల కుటుంబానికి చెందిన పీవీ తన పన్నెండు వందల ఎకరాల భూమిని భూమిలేని పేదలకు పంచారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఐ ఎన్ టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, నాయకులు జి వెంకటస్వామి, రియాజుద్దీన్, బి సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్ బాషా, అతిఫ్ అలీ ఖాన్, వార్డు ఇన్చార్జి ఎన్ సుంకన్న, రవికుమార్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- కర్నూలు జిల్లా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మనగళం, కోసిగి : రూఫ్ లెవెల్, రూఫ్ కాస్ట్ స్థాయిలో ఉన్న ఇంటి నిర్మాణాల పై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. మంగళవారం కోసిగి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హౌసింగ్ కి సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి మోటివేషన్ చేసి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను ఆదేశించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాల గురించి పిల్లల తల్లి తండ్రులకి, పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ మహిళా పోలీసుకు సూచించారు. హౌస్ ట్యాక్స్ కలెక్షన్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి సరఫరా లో ఎటువంటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పైప్ లైన్, మోటార్ మరమ్మతులు ఏమైనా ఉంటే వెంటనే చేయించాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డీపీఓ భాస్కర్, కోసిగి తహసిల్దార్ వేణుగోపాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నమ్మ సర్కిల్ లో శ్రామిక్ ఉత్సవ్




మనగళం, కర్నూలు సిటీ : సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కర్నూల్ నగరంలోని చెన్నమ్మ సర్కిల్లో శ్రామిక ఉత్సవ్ (కళారూపాల ప్రదర్శన) కార్యక్రమాన్ని నగర అధ్యక్షులు నగేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ, ఎండి అంజిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దివాకర్, నగర కార్యదర్శి నరసింహులు మాట్లాడారు. ఎన్నో త్యాగాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోడ్స్ పెట్టడం వల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. చట్టాన్ని ఎవరైనా యజమానులు ఉల్లంఘిస్తే కార్మికులు చట్టాలను ఉపయోగించుకొని వారికి రావాల్సిన బెనిఫిట్స్, హక్కులను పొందేవారు. యజమానులు అమలు చేయకపోతే కచ్చితంగా వారికి శిక్షలు పడతాయని భయం ఉండేది. ఇప్పుడు లేబర్ కోడ్స్ వల్ల అలాంటి భయం పోయి కార్మికులు యజమానులకు బానిసలు లాగా ఉండాల్సిన పరిస్థితి వస్తుంది. కార్మికులు యజమానులను బ్రతిమాలుకొని అడుక్కొని తమకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన పరిస్థితి కల్పించారని ఆరోపించారు. ప్రజానాట్యమండలి సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సీఐటీయూ సంయుక్తంగా కళారూపాలను, నాటికలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎం గోపాల్, నగర ఉపాధ్యక్షులు రాముడు, సుధాకరప్ప, ఏసు రాజు, సహాయ కార్యదర్శి మహమ్మద్ రఫీ, ఓబులేష్, నాయకులు గోవిందు, శ్రీనివాసులు, ప్రజా కళాకారుడు మహమ్మద్ మియా, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బసవరాజు, నాగరాజు, నాయకులు నోమేశ్వరి, బజారి, బతుకన్న, లక్ష్మీ సరిత తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : ఏపీ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ న్యూ సిటీ కమిటీ సమావేశం వీరనారి చాకలి ఐలమ్మ భవనం నందు న్యూ సిటీ అధ్యక్షుడు సి రాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్, జిల్లా ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు, న్యూ సిటీ కార్యదర్శి సి శేషాద్రి మాట్లాడారు. సాధారణ ఎన్నికల సందర్భంగా కూటమి పెద్దలు రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. జనవరి నాల్గవ తేదీ ఉదయం 10 గంటలకు 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా నిర్వహించే సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు ఎల్లయ్య, మద్దిలేటి, కర్రన్న, శ్రీనివాసులు, హరి, రమేష్, కిషోర్, రాఘవేంద్ర, వీరేష్, పెద్ద దస్తగిరి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు రోజుల్లోనూ పన్నులు చెల్లించవచ్చు

- వడ్డీ లేకుండా ఆస్తిపన్ను చెల్లించేందుకు ఇంకా ఎనిమిది రోజులే
- నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : సెలవు రోజుల్లో సైతం నగరపాలక సంస్థకు సంబంధించిన పన్నులను చెల్లించే సౌకర్యం కల్పించామని నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు తెలిపారు. మంగళవారం ఆయన పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ వడ్డీ లేకుండా ఆస్తిపన్ను చెల్లించేందుకు ఇంకా కేవలం ఎనిమిది రోజులు మాత్రమే గడువు మిగిలి ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తిపన్ను బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు. క్రిస్మస్, ఆదివారం వంటి సెలవు రోజుల్లో సైతం కౌంటర్లు, ఆన్‌లైన్ విధానం ద్వారా పన్నులు చెల్లించవచ్చని సూచించారు. గడువు ముగిసిన అనంతరం వడ్డీ విధించబడుతుందని, ఆలస్యం చేయకుండా పన్నులు చెల్లించాలని కోరారు. నగర అభివృద్ధి కార్యక్రమాలకు పన్నులే ప్రధాన ఆధారమని, ప్రతి పౌరుడు బాధ్యతగా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏసుక్రీస్తు జననం అపూర్వం

మనగళం, కర్నూలు సిటీ : యేసుక్రీస్తు జననం అపూర్వమైనదని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు పేర్కొన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న అధ్యక్షతన జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎం సుధాకర్ బాబు మాట్లాడారు. యేసు క్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే ప్రపంచ పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. అనంతరం పాస్టర్ అన్నమ్మ వినోద్ కుమార్ మాట్లాడుతూ "క్రీస్తు ప్రేమ, ఆప్యాయతలను పెంచు, శాంతిని పంచు" అంటూ పాపాల నుండి ప్రజలను విముక్తి చేయడానికి జన్మించిన క్రీస్తు ఆ ప్రజల కోసమే ముళ్ళ కిరీటాన్ని ధరించి, సిలువపై రక్తం చిందించాడని చెప్పారు. ఈ ప్రపంచానికి క్రీస్తు ప్రేమ తత్వమే దేవోపదేశము ..మానవత్వమే సారాంశము అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా, పాస్టర్ మనోహర్ బాబు, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఓబిసి సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎ సూర్య ప్రకాశ్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అమన్, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, నాయకులు జి వెంకటస్వామి, జోసెఫ్ నోయల్, అబ్దుల్ హై, షేక్ మాలిక్ బాషా, వసిబాషా , గయాస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## 2026లో మొబైల్ రీఛార్జ్ ధరల పెంపు తప్పదా?




హైదరాబాద్ ఽ, డిసెంబర్ 23, 2025 , మనగళం, .: కొత్త ఏడాది ప్రారంభంతోనే దేశవ్యాప్తంగా మొబైల్ వినియోగదారులకు భారీ ఆర్థిక భారం పడే సూచనలు కనిపిస్తున్నాయి. 2026లో మొబైల్ రీఛార్జ్ ప్లాన్‌ల ధరలు 16 నుంచి 20 శాతం వరకు పెరిగే అవకాశముందని మార్కెట్ నివేదికలు చెబుతున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రధాన టెలికాం సంస్థలు తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను సవరించేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

టెలికాం కంపెనీలు సగటు వినియోగదారు ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నాయి. గతంలో 2024 జూలైలో ఒకసారి ధరలు పెరిగిన నేపథ్యంలో, రెండేళ్ల వ్యవధిలోనే మరోసారి రేట్ల పెంపు రావడం వినియోగదారుల్లో ఆందోళనకు దారి తీస్తోంది. ముఖ్యంగా 5జీ సేవలు వినియోగిస్తున్న వారికి ఈ ధరల పెంపు మరింత భారంగా మారనుంది.

నివేదికల ప్రకారం, ఎయిర్‌టెల్‌లో 28 రోజుల అన్‌లిమిటెడ్ 5జీ ప్లాన్ ధర రూ.319 నుంచి రూ.419 వరకు పెరిగే అవకాశం ఉంది. అదే విధంగా రోజుకు 1.5 జీబీ డేటా కలిగిన జియో ప్లాన్ ప్రస్తుతం ఉన్న రూ.299 నుంచి రూ.359కు చేరవచ్చని అంచనా. అలాగే రూ.349 ధర ఉన్న 28 రోజుల 5జీ ప్లాన్ రూ.429కు పెరగొచ్చని చెబుతున్నారు. దీని వల్ల వినియోగదారులు నెలకు అదనంగా రూ.80 నుంచి రూ.100 వరకు ఖర్చు చేయాల్సి రావచ్చు.

వొడాఫోన్ ఐడియా విషయానికి వస్తే, 28 రోజుల చెల్లుబాటు గల రోజుకు 1 జీబీ డేటా ప్లాన్ ధర రూ.340 నుంచి రూ.419కి పెరిగే సూచనలు ఉన్నాయి. అలాగే 56 రోజుల పాటు రోజుకు 2 జీబీ డేటా కలిగిన ప్లాన్ రూ.579 నుంచి రూ.699 వరకు చేరే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ఈ రేట్ల పెంపు అమల్లోకి వస్తే, సాధారణ వినియోగదారులపై స్పష్టమైన ప్రభావం చూపనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కొత్త ఏడాదిలోనే మొబైల్ ఖర్చులు పెరగడం కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారంగా మారనుంది.

## ఏసునాథుని జన్మదినం.. మానవాళికి మహోదయం

- ఇంచార్జీ కమిషనర్ (ఎఫ్ఏసి) ఆర్‌జివి కృష్ణ



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : ఏసునాథుని జన్మదినం మానవాళికి మహోదయంగా నిలిచిందని, ప్రేమ, శాంతి, సోదరభావాలకు ప్రతీకగా క్రిస్మస్ పండుగ ప్రపంచానికి సందేశం ఇస్తోందని నగరపాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్ (ఎఫ్ఏసి) ఆర్‌జివి క్రిష్ణ అన్నారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని కర్నూలు డయాసిస్ సోషల్ సర్వీస్ సొసైటీ (కేడీఎస్ఎస్) అధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. సంస్థ ప్రతినిధులతో కలిసి ఇంచార్జీ కమిషనర్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగల సందర్భంలో పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడుతాయని తెలిపారు. సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించడంలో క్రిస్మస్ పండుగ స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, నగర అభివృద్ధి కార్యక్రమాల్లో అన్ని వర్గాల సహకారం అవసరమని సూచించారు. నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, కేడీఎస్-ఎస్ సంస్థ ప్రతినిధులు టి.జోసెప్, తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మనగళం, కర్నూలు సిటీ : కూటమి సర్కార్ 104 ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తుందని, ఇప్పటికైనా స్పందించి వెంటనే పరిష్కరించాలని వైసీపీ నేత ఎస్వీ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో ఉద్యోగులు చేపట్టిన ధర్నాకు ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు, ఉద్యోగులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ప్రజలకు అత్యవసర ఆరోగ్య సేవలు అందిస్తున్న 104 ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. తగ్గించిన వేతనాలు వెంటనే పునరుద్ధరించాలని, బకాయి వేతనాలను చెల్లించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలన్నారు. కార్మికుల హక్కుల రక్షణకు వైసీపీ ముందుండి పోరాటం చేస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో 104 ఉద్యోగులు, యూనియన్ నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం.... ప్రాణదానం

- 50 సార్లు రక్తదానం చేసిన కర్నూలు టు టౌన్ కానిస్టేబుల్ చిన్న సుంకన్న - కానిస్టేబుల్ ను సత్కరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడం లాంటిదని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చిన్న సుంకన్న 50 సార్లు రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడంతో ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో మంగళవారం ఆయనను అభినందించారు. శాలువ , పూల మాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ , సేవాభావంతో రక్తదానం చేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ , కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు ఉన్నారు.

## పాత స్ప్లెండర్‌ను విద్యుత్ బైక్‌గా మార్చుకోండి..



హైదరాబాద్ ఽ, డిసెంబర్ 23, 2025 , మనగళం, దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు నమ్మకమైన ద్విచక్ర వాహనంగా పేరొందిన స్ప్లెండర్ బైక్ యజమానులకు శుభవార్త. కేంద్ర రవాణా నిబంధనలకు అనుగుణంగా ప్రాంతీయ రవాణా కార్యాలయం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, పాత స్ప్లెండర్ బైకులను ఇప్పుడు తక్కువ ఖర్చుతోనే పూర్తిస్థాయి విద్యుత్ వాహనాలుగా మార్చుకునే అవకాశం అందుబాటులోకి వచ్చింది. గోగో ఏ1 సంస్థ ప్రత్యేకంగా స్ప్లెండర్ మోడళ్ల కోసం రూపొందించిన మార్పిడి పరికరాన్ని ప్రవేశపెట్టింది. ఈ పరికరం ధర కేవలం 35,000 మాత్రమేనని సంస్థ వెల్లడించింది.

ఈ మార్పిడి ప్రక్రియలో పాత పెట్రోల్ ఇంజిన్‌ను తొలగించి, అధిక సామర్థ్యం గల బ్యాటరీ, మోటార్, నియంత్రణ యంత్రాంగం, విద్యుత్ వైరింగ్‌ను అమర్చుతారు. బైక్ యొక్క మౌలిక నిర్మాణం, రూపకల్పన యథాతథంగా ఉంటాయి. అందువల్ల రైడింగ్ అనుభవంలో పెద్దగా మార్పు ఉండదని సంస్థ చెబుతోంది. ముఖ్యంగా ఈ మార్పిడి పరికరం అధికారిక అనుమతి పొందినదే కావడంతో, నమోదు, బీమా వంటి చట్టపరమైన అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

ఈ విద్యుత్ మార్పిడి పరికరం ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే గరిష్ఠంగా 151 కిలోమీటర్ల దూరం ప్రయాణించే సామర్థ్యం కలిగి ఉందని సమాచారం. రోజువారీ ప్రయాణాలతో పాటు దీర్ఘదూర ప్రయాణాలకు కూడా ఇది అనుకూలంగా ఉండటంతో, విద్యుత్ వాహనాలపై ఉన్న రేంజ్ భయాన్ని ఇది తొలగిస్తోంది. పెరుగుతున్న ఇంధన ధరల నేపథ్యంలో ఈ మార్పిడి ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. కొత్త విద్యుత్ బైక్ కొనాలంటే లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుండగా, ఈ విధానం ద్వారా తక్కువ పెట్టుబడితోనే అదే ప్రయోజనం పొందవచ్చు.

దేశంలో విద్యుత్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న తరుణంలో, పర్యావరణానికి హానికరమైన ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ఈ మార్పిడి కీలకంగా మారనుంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు కూడా గణనీయంగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. గోగో ఏ1 సంస్థ ఇప్పటికే దేశవ్యాప్తంగా 50కు పైగా కేంద్రాలను ఏర్పాటు చేసి, అమరిక, సేవలు, బ్యాటరీ సహాయం వంటి సౌకర్యాలను అందిస్తోంది.

తక్కువ ఖర్చు, ఎక్కువ ప్రయాణ సామర్థ్యం, పర్యావరణ హితమైన లక్షణాలతో పాత స్ప్లెండర్ బైక్‌ను విద్యుత్ వాహనంగా మార్చుకోవడం ఇప్పుడు స్ప్లెండర్ యజమానులకు ఒక స్మార్ట్ ఎంపికగా మారుతోంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## వినియోగదారుడి హక్కే ప్రజాస్వామ్య బలం

ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న భారతదేశంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పాటించడం వెనుక ఒక స్పష్టమైన సందేశం ఉంది. వినియోగదారుడు బలంగా ఉన్నప్పుడే మార్కెట్ వ్యవస్థ న్యాయంగా పనిచేస్తుంది. 1986లో వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిన రోజున గుర్తుగా ఈ దినాన్ని నిర్వహిస్తున్నారు. లాభమే లక్ష్యంగా సాగుతున్న వ్యాపార ప్రపంచంలో వినియోగదారుడి హక్కులను కాపాడేందుకు ఈ చట్టం ఒక మైలురాయిగా నిలిచింది.

వినియోగదారుడు కేవలం కొనుగోలుదారుడు మాత్రమే కాదుబీ ఆర్థిక వ్యవస్థను నడిపించే కీలక శక్తి. సరైన సమాచారం, నాణ్యమైన ఉత్పత్తి, న్యాయమైన ధర, భద్రత, వినిపించుకునే అవకాశం ఇవన్నీ వినియోగదారుడి మౌలిక హక్కులు. అయితే వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితుల్లో, ఆన్‌లైన్ కొనుగోళ్లు, డిజిటల్ లావాదేవీల పెరుగుదలతో మోసాల రూపాలు కూడా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుడికి చట్టపరమైన అవగాహన లేకపోతే అతడు సులభంగా దోపిడీకి గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం యొక్క అసలైన ఉద్దేశ్యం కేవలం ఒక రోజు కార్యక్రమాలకు పరిమితం కావడం కాదు. వినియోగదారుడికి తన హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయని గుర్తుచేయడమే దీని సారాంశం. తప్పుడు సమాచారం నమ్మకుండా ఉండటం, బిల్లులు, రసీదులు భద్రపరుచుకోవడం, నాణ్యత లేని ఉత్పత్తులపై ప్రశ్నించడం, మోసాలను సహించకుండా చట్టపరమైన మార్గాన్ని ఎంచుకోవడం ఇవి బాధ్యతాయుత వినియోగదారుడి లక్షణాలు. వినియోగదారుల కోర్టులు, హెల్ప్‌లైన్‌లు, ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది ఇప్పటికీ "మన వల్ల ఏమీ కాదు" అనే భావనతో మౌనంగా ఉంటున్నారు. ఇదే వ్యాపార మోసగాళ్లకు బలం అవుతోంది. వినియోగదారుడు ప్రశ్నించడాన్ని అలవాటు చేసుకుంటేనే వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది. ఒక వినియోగదారుడి ధైర్యం వెనుక మరెందరో హక్కులు రక్షించబడే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చినా, వాటిని జీవంతంగా మార్చేది ప్రజలే. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ వినియోగదారుల హక్కులపై విస్తృత అవగాహన అవసరం. పాఠశాల స్థాయి నుంచే వినియోగదారుల విద్యను ప్రవేశపెడితే, రాబోయే తరం మరింత జాగ్రత్తగా, చైతన్యవంతంగా ఎదుగుతుంది. మీడియా, పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ అవగాహన ఉద్యమంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఒక ప్రశ్నను మన ముందుంచుతుంది. మనం నిజంగా మన హక్కులను వినియోగించుకుంటున్నామా? లేక మోసాలను మౌనంగా భరిస్తున్నామా? వినియోగదారుడు బలహీనంగా ఉంటే మార్కెట్ అశాసనంగా మారుతుందిబీ వినియోగదారుడు చైతన్యవంతుడైతే వ్యవస్థ న్యాయంగా మారుతుంది. కాబట్టి ఈ రోజు ఒక గుర్తుచూపు మాత్రమే కాదు మన హక్కుల కోసం నిలబడాల్సిన బాధ్యతను గుర్తు చేసే పిలుపు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 24న భారతదేశంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పాటించడం వెనుక ఒక స్పష్టమైన సందేశం ఉంది. వినియోగదారుడు బలంగా ఉన్నప్పుడే మార్కెట్ వ్యవస్థ న్యాయంగా పనిచేస్తుంది. 1986లో వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిన రోజున గుర్తుగా ఈ దినాన్ని నిర్వహిస్తున్నారు. లాభమే లక్ష్యంగా సాగుతున్న వ్యాపార ప్రపంచంలో వినియోగదారుడి హక్కులను కాపాడేందుకు ఈ చట్టం ఒక మైలురాయిగా నిలిచింది. వినియోగదారుడు కేవలం కొనుగోలుదారుడు మాత్రమే కాదుబీ ఆర్థిక వ్యవస్థను నడిపించే కీలక శక్తి. సరైన సమాచారం, నాణ్యమైన ఉత్పత్తి, న్యాయమైన ధర, భద్రత, వినిపించుకునే అవకాశం ఇవన్నీ వినియోగదారుడి మౌలిక హక్కులు. అయితే వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితుల్లో, ఆన్‌లైన్ కొనుగోళ్లు, డిజిటల్ లావాదేవీల పెరుగుదలతో మోసాల రూపాలు కూడా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుడికి చట్టపరమైన అవగాహన లేకపోతే అతడు సులభంగా దోపిడీకి గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం యొక్క అసలైన ఉద్దేశ్యం కేవలం ఒక రోజు కార్యక్రమాలకు పరిమితం కావడం కాదు. వినియోగదారుడికి తన హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉన్నాయని గుర్తుచేయడమే దీని సారాంశం. తప్పుడు సమాచారం నమ్మకుండా ఉండటం, బిల్లులు, రసీదులు భద్రపరుచుకోవడం, నాణ్యత లేని ఉత్పత్తులపై ప్రశ్నించడం, మోసాలను సహించకుండా చట్టపరమైన మార్గాన్ని ఎంచుకోవడం ఇవి బాధ్యతాయుత వినియోగదారుడి లక్షణాలు. వినియోగదారుల కోర్టులు, హెల్ప్‌లైన్‌లు, ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థలు అందుబాటులో ఉన్నప్పటికీ, చాలా మంది ఇప్పటికీ "మన వల్ల ఏమీ కాదు" అనే భావనతో మౌనంగా ఉంటున్నారు. ఇదే వ్యాపార మోసగాళ్లకు బలం అవుతోంది. వినియోగదారుడు ప్రశ్నించడాన్ని అలవాటు చేసుకుంటేనే వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది. ఒక వినియోగదారుడి ధైర్యం వెనుక మరెందరో హక్కులు రక్షించబడే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చినా, వాటిని జీవంతంగా మార్చేది ప్రజలే. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకూ వినియోగదారుల హక్కులపై విస్తృత అవగాహన అవసరం. పాఠశాల స్థాయి నుంచే వినియోగదారుల విద్యను ప్రవేశపెడితే, రాబోయే తరం మరింత జాగ్రత్తగా, చైతన్యవంతంగా ఎదుగుతుంది. మీడియా, పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ అవగాహన ఉద్యమంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఒక ప్రశ్నను మన ముందుంచుతుంది. మనం నిజంగా మన హక్కులను వినియోగించుకుంటున్నామా? లేక మోసాలను మౌనంగా భరిస్తున్నామా? వినియోగదారుడు బలహీనంగా ఉంటే మార్కెట్ అశాసనంగా మారుతుందిబీ వినియోగదారుడు చైతన్యవంతుడైతే వ్యవస్థ న్యాయంగా మారుతుంది. కాబట్టి ఈ రోజు ఒక గుర్తుచూపు మాత్రమే కాదు మన హక్కుల కోసం నిలబడాల్సిన బాధ్యతను గుర్తు చేసే పిలుపు.

# ఘనంగా కాటసాని శివ నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు



మనగళం, కల్లూరు : పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుమారుడు యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వైసీపీ యువజన విభాగం కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పల్లె మధుమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కాటసాని శివ నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం " కేర్ బ్లడ్ బ్యాంక్ " ప్రతినిధులు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కాటసాని అభిమానులు రక్తదానం చేశారు. కర్నూలు నగరంలో "అక్షయ శ్రీ ఫౌండేషన్" నాగార్జున ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం, రోడ్డు సైడ్ లో ఉన్న వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో అన్నదానం : పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుమారుడు యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం అనంతపురం జిల్లాలో అన్నదానం చేశారు. కాటసాని అభిమానులు



అమర్నాథ్, సురేష్ రెడ్డి,రాజశేఖర్,చలపతి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ కింద ఆపరేషన్ కోసం 8 లక్షలు మంజూరు...

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన ముల్లా ఖాదర్...



నందవరం డిసెంబర్ 23 మనగళం న్యూస్ : నందవరం మండల పరిధిలోని స్థానిక నాగలదిన్నె గ్రామానికి చెందిన ముల్లా ఖాదర్ కుమారుడు హాట్ బ్రెయిన్ కోసం 8 లక్షల రూపాయలు యశోద హాస్పిటల్ చికిత్స కోసం తెలుగు లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఏం చేయాలని దిక్కు తెలియని స్థితిలో సీఎంఆర్ఎఫ్ కింద అప్లై చేసిన తర్వాత నాలుగు రోజుల్లోనే 8 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద అమౌంట్ రావడం జరిగిందని సందర్భంగా



టిడిపి నాయకులు భాస్కర చంద్రశేఖర్ మరియు సొసైటీ బ్యాంక్ చైర్మన్ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు నాగలదిన్నె గ్రామానికి చెందిన ముల్ల ఖాదర్ అతను కుమారుడుకు బ్రెయిన్ స్ట్రోక్ కోసం సీఎంఆర్ఎఫ్ కింద నాలుగు రోజుల కె 8 లక్షలు రూపాయలు సాంక్షన్ కావడం మాకు ఎంతో సంతోషంగా ఉందని ఈ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం సహాయం చేయటంలో చంద్రబాబు నాయుడు కన్నా వేరే నాయకుడు దొరకదని ఆయనను మనము ఎప్పుడు మర్చిపోకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగలదిన్నె గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# గోసానిపల్లెలో తితిదే ధార్మిక కార్యక్రమాలు

మనగళం, డోన్ : "ప్రపంచంలో కులాలకు, మతాలకు, జాతులకు, దేశాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆచరించదగిన ధార్మిక జీవనాన్ని ప్రబోధించే మహత్తర గ్రంథం శ్రీమద్రామాయణమని, ధర్మానికి నిలువెత్తు రూపంగా భాసించే శ్రీరాముని ఆదర్శవంతమైన వ్యక్తిత్వం అందరికీ అనుసరణీయమ"ని ప్రముఖ ప్రవచనకర్త డాక్టర్ తొగట సురేశ్ బాబు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు – హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, డోన్ మండలం, గోసాని పల్లె గ్రామంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంనందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రామాయణం విశిష్టతపై ధార్మికోపన్యాసకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు ప్రసంగించారు. "భారతదేశం కర్మభూమి. మానవులందరూ తాము నిర్వర్తించే కర్మానుసారం ఫలితాలను పొందుతారని, భగవంతుడు ఈ భారత దేశంలోనే దుష్ట శిక్షణకై, శిష్ట రక్షణకై, సన్మార్గ ప్రబోధానికై, మానవీయ ధార్మిక, నైతిక విలువల పరిరక్షణకై అవతరిస్తూ ఉంటాడని చెప్పారు. మానవుడు ప్రశాంత జీవనం గడపడానికి,అసూయా ద్వేషాలు లేని సమ సమాజం రూపొందటానికి ఈ ఆధ్యాత్మిక జ్ఞాన సాధన ఎంతో ఉపకరిస్తుందన్నారు. మూడు రోజులపాటు ఉపన్యాసాలు, భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ, కుంకుమార్చన



కార్యక్రమాలతోపాటు శనివారం భజనతో ధార్మిక కార్యక్రమాలు ముగుస్తాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవస్వామి, సత్సంగ ప్రముఖ్ బండారు రామకృష్ణ, సూర్యనారాయణ, రామాంజనేయులు, శ్రీనివాసులు, రంగయ్య, మధు, గంగన్న, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# స్టార్‌లింక్ ఉపగ్రహాలపై రష్యా కన్ను.. అంతరిక్షంలో కొత్త ముప్పు

హైదరాబాద్ , డిసెంబర్ 23, 2025 , మనగళం, :ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ ఉపగ్రహ వ్యవస్థకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇప్పటికే స్టార్‌లింక్ కూటమిలోని 35956 సంఖ్య గల కృత్రిమ ఉపగ్రహం నియంత్రణ కోల్పోయి భూమి వైపు కదులుతున్న నేపథ్యంలో నిపుణులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇప్పుడు రష్యా నుంచి మరో పెద్ద ముప్పు పొంచి ఉందని అంతర్జాతీయ నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి.

అంతరిక్ష కక్ష్యలో తిరుగుతున్న వందలాది కృత్రిమ ఉపగ్రహాలను ఒకేసారి నాశనం చేయగలిగే అధునాతన ఆయుధాన్ని రష్యా అభివృద్ధి చేస్తోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని అంతర్జాతీయ వార్తా సంస్థల ద్వారా నిఘా వర్గాలు బయటపెట్టాయి. ఈ ఆయుధం ద్వారా సూక్ష్మ పెల్లెట్లను అంతరిక్షంలోకి ప్రయోగించి ఉపగ్రహాలకు తీవ్ర నష్టం కలిగించేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. దీనికి 'జీరో ఎఫెక్ట్' అనే పేరు పెట్టినట్లు చెబుతున్నారు. ఒకేసారి వందలాది సూక్ష్మ పెల్లెట్లు ప్రయోగిస్తే, ఒకే కక్ష్యలో ఉన్న అనేక ఉపగ్రహాలు పూర్తిగా నాశనం అయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ తరహా వినాశకర ఆయుధాల అభివృద్ధి అంతరిక్ష భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతుందని అమెరికాలోని అంతరిక్ష భద్రతా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కక్ష్యలో తిరిగే ఆయుధాల అభివృద్ధిని అడ్డుకునేలా ఐక్యరాజ్య సమితి తక్షణమే చొరవ చూపాలని వారు సూచిస్తున్నారు. అయితే గతంలోనే అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న అంతరిక్ష ఆయుధాలను మోహరించబోమని రష్యా అధ్యక్షుడు ప్రకటించినా, ప్రస్తుత పరిణామాలు కొత్త అనుమానాలకు దారితీస్తున్నాయి.

తక్కువ ఎత్తులో ప్రయాణించే స్టార్‌లింక్ ఉపగ్రహాలు రష్యా గగనతలంపై నిఘా పెట్టి ఉక్రెయిన్‌కు కీలక సమాచారాన్ని అందిస్తున్నాయని రష్యా భావిస్తున్నట్లు పశ్చిమ దేశాల నిఘా వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణంగానే స్టార్‌లింక్ ఉపగ్రహాలు తమ భద్రతకు ముప్పుగా మారాయని భావిస్తూ వాటిని నిర్వీర్యం చేయాలన్న ఆలోచనలో రష్యా ఉన్నట్లు సమాచారం. సైనిక నిపుణుల మాటల్లో చెప్పాలంటే, మిల్లీమీటర్ పరిమాణంలో ఉండే సూక్ష్మ పెల్లెట్లను భూతల లేదా గగనతల నిఘా వ్యవస్థలు గుర్తించడం చాలా కష్టం. అలాంటి పెల్లెట్లతో దాడి జరిగితే ఉపగ్రహాలను రక్షించడం దాదాపు అసాధ్యమని, అంతేకాదు దాడి వెనుక ఎవరు ఉన్నారన్నది నిర్ధారించడం కూడా కష్టమవుతుందని వారు హెచ్చరిస్తున్నారు. ఒకే కక్ష్యలో ఉన్న ఉపగ్రహాలు శ్రేణిగా నాశనం కావచ్చని, ఇది భవిష్యత్తులో ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

# పెన్షన్ సమస్యలకు పరిష్కారం..



హైదరాబాద్ , డిసెంబర్ 22, 2025 , మనగళం, : పెన్షన్ విరాళాల విషయంలో ఎన్నాళ్లుగా ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్న సమస్యలకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. తప్పుగా చెల్లించబడిన లేదా పూర్తిగా చెల్లించని పెన్షన్ విరాళాలను సరిదిద్దేందుకు కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. పెన్షన్‌కు అర్హత లేని ఉద్యోగుల పేరుతో యజమానులు పెన్షన్ నిధులు జమ చేయడం, అర్హత ఉన్న ఉద్యోగుల విషయంలో మాత్రం పెన్షన్ విరాళాలు చెల్లించకపోవడం వంటి లోపాలు ఎక్కువగా నమోదవుతున్నాయని సంస్థ గుర్తించింది. ఈ కారణంగా ఉద్యోగుల పెన్షన్ క్లెయిమ్‌ల ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుందని పేర్కొంది.

కొత్త మార్గదర్శకాల ప్రకారం అర్హత లేని ఉద్యోగుల కోసం పొరపాటున జమ చేసిన పెన్షన్ మొత్తాన్ని తిరిగి లెక్కించనున్నారు. ఆ మొత్తానికి సంబంధించి సంస్థ ప్రకటించిన వడ్డీని కూడా కలిపి సరిచేస్తారు. మినహాయింపు లేని సంస్థల విషయంలో పెన్షన్ ఖాతాలో ఉన్న మొత్తం భవిష్య నిధి ఖాతాకు బదిలీ చేసి, ఉద్యోగి సేవా రికార్డు నుంచి పెన్షన్ సేవను తొలగిస్తారు. మినహాయింపు పొందిన సంస్థల విషయంలో వడ్డీతో సహా తప్పుగా జమ చేసిన మొత్తాన్ని సంబంధిత భవిష్య నిధి ట్రస్ట్ ఖాతాకు బదిలీ చేస్తారు. అలాగే ఉద్యోగి ఖాతాలో నమోదైన తప్పు పెన్షన్ సేవను రద్దు చేస్తారు. ఇక పెన్షన్‌కు అర్హత ఉన్న ఉద్యోగులను పొరపాటున పథకం నుంచి మినహాయించిన సందర్భాల్లో వడ్డీతో సహా చెల్లించాల్సిన పెన్షన్ విరాళాలను లెక్కించి పెన్షన్ ఖాతాలో జమ చేస్తామని సంస్థ స్పష్టం చేసింది. మినహాయింపు లేని సంస్థల విషయంలో ఈ మొత్తాన్ని భవిష్య నిధి ఖాతా నుంచి పెన్షన్ ఖాతాకు బదిలీ చేస్తారు. అనంతరం ఉద్యోగి సేవా కాలంలో పెన్షన్ విరాళాలు చెల్లించని సమయాన్ని కూడా కలిపి రికార్డులను నవీకరిస్తారు. మినహాయింపు పొందిన సంస్థల విషయంలో సంబంధిత భవిష్య నిధి ట్రస్ట్ వడ్డీతో సహా పెన్షన్ మొత్తాన్ని లెక్కించి నేరుగా సంస్థ పెన్షన్ ఖాతాకు బదిలీ చేస్తుంది. ఖచ్చితమైన లెక్కలు, పారదర్శకత కోసం అవసరమైన చోట వాస్తవ నిధుల బదిలీ తప్పనిసరిగా జరుగుతుందని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ స్పష్టం చేసింది. ఈ కొత్త మార్గదర్శకాలతో పెన్షన్ క్లెయిమ్‌లలో ఉన్న గందరగోళం తొలగి, ఉద్యోగులకు న్యాయం జరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## 9వ వార్డులో రచ్చబండ నిర్వహించిన ఎమ్మెల్యే కోట్ల





మన గళండోన్ పట్టణంలోని 9వ వార్డులో ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, త్రాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, విద్యుత్, సంక్షేమ పథకాలు వంటి అనేక అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన సమస్యలను శ్రద్ధగా విన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాతపేట ప్రాంతంలో ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రిని రాబోయే వారం పది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. అలాగే రైల్వే గేట్ల వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఫ్లైఓవర్‌కు సంబంధించిన ర్యాంప్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని, ప్రతి వార్డులో అభివృద్ధి పనులు సమానంగా చేపడతామని తెలిపారు.

# నాగార్జున విద్యా నిలయంలో ఘనంగా జరిగిన రైతు దినోత్సవ వేడుకలు





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక నాగార్జున విద్యా నిలయంలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు హేమాద్రి రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హేమాద్రి రెడ్డి రైతు యొక్క కష్టాల గురించి తెలియజేసి రైతులకు ప్రభుత్వాలు అండగా నిలవాలని అన్నారు మాట్లాడుతూ రైతు దేశానికి మరియు ప్రపంచానికి అన్నము పెట్టే అన్నదాత అని అన్నారు. డైరెక్టర్లు నాగార్జున యాదవ్ మాట్లాడుతూ రైతులకు సహకార సంఘాలు మరియు ప్రజలు వాళ్ళను కష్ట సమయాల్లో ఆదుకోవాలి అని అన్నారు, ఈ సందర్భంగా ఎద్దుల సూర్య రెడ్డి మాట్లాడుతూ రైతులు దేశానికి మరి ఒక సైనికులు అని అన్నారు అలాగే రైతు లేకుంటే మానవ జీవన మనగడ సాగదు అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు, ఎద్దుల యశస్విని మాట్లాడుతూ ఈరోజు మన ఐదు వేళ్ళు నోటిలోకి పోతున్నాయి అంటే అది రైతు వల్లనే, మన దేశాన్ని కాపాడే జవాన్ ఎంత ముఖ్యమో మనకు అన్నము పెట్టె రైతు కూడా అంతే ముఖ్యము అని జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని విద్యార్థులచే పలికించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతు వేషధారణలో వచ్చి డాన్సులు, స్కిట్లు రైతుల కష్టాలు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

– భవిష్య తరాలకు సారవంతమైన భూమిని అందిద్దాం – డ్రిప్ ఇరిగేషన్‌తో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధ్యం
– పాడి పరిశ్రమతో రైతులకు స్థిరమైన ఆర్థిక లాభాలు – కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి




మనగళం, కోసిగి : భవిష్య తరాలకు సారవంతమైన భూమిని అందించాలంటే సేంద్రియ వ్యవసాయ విధానాలను విస్తృతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి స్పష్టం చేశారు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతింటుందని, దీర్ఘకాలిక వ్యవసాయాభివృద్ధికి సేంద్రియ సాగు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కోసిగి మండలం చింతకుంట గ్రామంలో రైతు నారాయణ సాగు చేస్తున్న ఉల్లి, వేరుశనగ పంటలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగు విధానాలు, పెట్టుబడి, దిగుబడి, మార్కెట్ అవకాశాలపై రైతుతో వివరంగా చర్చించారు. ఈ సందర్భంగా రైతు నారాయణ మాట్లాడుతూ ఉల్లి పంటకు ఎకరానికి సుమారు రూ.50 వేల వరకు ఖర్చు అవుతుందని, సగటున 80 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. మార్కెట్‌లో అనుకూల ధర లభిస్తే ఎకరానికి రూ.లక్ష వరకు ఆదాయం సాధ్యమవుతుందని వివరించారు. అలాగే వేరుశనగ పంటకు ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చుతో 7 నుండి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, పంట అవశేషాలను పశువుల మేతకు కూడా వినియోగిస్తున్నామని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా పంటల నాణ్యత పెరిగి, మార్కెట్‌లో మంచి ధరలు లభించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. పశుపోషణ, పాల ఉత్పత్తి, పశువుల ఆరోగ్య సంరక్షణ, మేత నిర్వహణ అంశాలపై పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వేణు గోపాల్ శర్మ, ఎంపీడీవో మెహబూబ్ భాష్, హార్టికల్చర్, అగ్రికల్చర్, శాఖలకు చెందిన అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహం నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం

మనగళం, కోసిగి : వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహం నిర్వహణ పట్ల జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహంలో సక్రమంగా భోజనం అందించినందుకు వార్డెన్ గోపాల్, విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిసున్నందుకు వాచ్మెన్ రామయ్యపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణ సక్రమంగా చేయని అసిస్టెంట్ బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ కు షో కాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి బీసీ సంక్షేమ అధికారిని ఆదేశించారు. మంగళవారం కోసిగి మండల కేంద్రంలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సమీకృత బాలుర వసతి గృహ సముదాయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా పిల్లలతో మాట్లాడుతూ భోజనం ఏ విధంగా ఉంటోంది, మెనూ ప్రకారం రోజు ఏ భోజనం అందిస్తున్నారో తెలుసా అని పిల్లలను ఆరా తీశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, చికెన్ తక్కువ పరిమాణం లో ఇస్తున్నారని, అరటిపండు ఇవ్వడం లేదని, ఆదివారం రోజు టిఫిన్ చాలా ఆలస్యంగా పెడతారని, బాత్రూమ్ లు శుభ్రంగా ఉండవని, లైట్, ఫ్యాన్ లు సరిగా పని చేయవని, డార్మిటరి డోర్ లు, విండో లు ఊడిపోయే స్థితిలో ఉన్నాయని, వాచ్మెన్ దురుసుగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు ఎందుకు భోజనం అందించడం లేదని, ఇదే స్థానంలో మీ పిల్లలు ఉంటే ఇదే విధంగా చేస్తారా? పిల్లలకి ఇచ్చే పాలలో నీటిని అధికంగా కలిపి ఇస్తారా, చికెన్ కొంచెమే పెట్టడం ఏంటని, అరటిపండు ఎందుకు ఇవ్వడం లేదని కలెక్టర్ వంట సిబ్బంది పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత వంట సిబ్బందిని వెంటనే మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫోన్ ద్వారా బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఓ భాస్కర్, కోసిగి తహసీల్దార్ వేణుగోపాల్ స్వామి, ఎంపిడిఓ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందిస్తాం

– జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్



మనగళం, నంద్యాల : పెండింగ్ ఉన్న ఫార్మ్లు ను వేగవంతంగా పరిష్కరించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ఎ.ప్రదీప్, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎ. నరేంద్ర కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ఫార్మ్లు 6, 7, 8 లను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా ఓటర్ల జాబితాలో అస్పష్టమైన ఫోటోలు, ఒకరి ఫోటోకు బదులు మరొకరి ఫోటోలు, మనుషులు లేని ఫోటోలను జనవరి 10వ తేదీ లోపు సవరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించడం జరిగిందని, సదరు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని, ఎలక్ట్రోల్ ఓటర్ మ్యాపింగ్ ను కూడా పూర్తి చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు డిఆర్ఓ వివరించారు. అదేవిధంగా "బుక్ ఏ కాల్ బిఎల్ఓ" కార్యక్రమం ద్వారా ఓటర్లకు ఎటువంటి సమస్య ఉన్న పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్ లో నమోదు చేసినట్లయితే నేరుగా బిఎల్ఓలు సదరు నంబర్కు ఫోన్ చేసి వారి సమస్యను తెలుసుకొని పరిష్కరిస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నికలలో ఈవీఎం మిషిన్లకు బదులుగా బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేయాలని, బిఎల్ఓలు ఫీల్డ్ విజిట్ క్షుణ్ణంగా జరిపేలా చూడాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓకు నివేదించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# శ్రీ బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.12.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం,బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి.



అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

# నందీశ్వరస్వామికి విశేషపూజ





మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.12.2025) ఆలయ ప్రాంగణం లోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహా గణపతి పూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చ నలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (23.12.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన





పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కింపు





మనగళం శ్రీశైలం : ఈ రోజు(22.12.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 4,89,38,741/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (25.11.2025నుండి22.12.2025 వరకు) సమర్పించడం జరిగింది. అదేవిధంగా 570 %-% యుఎస్ఏ డాలర్లు, 47 %-% సింగపూరు డాలర్లు, 20 %-% సౌది అరేబియా రియాల్స్, 30- యు.ఏ.ఈ దిర్హామ్స్, 80 %-% ఆస్ట్రేలియా డాలర్లు, 15 %-% ఇంగ్లాడ్ పౌండ్స్, 25 %-% కెనడా డాలర్లు, 14 %-% మలేషియా రింగిట్స్, 03 - కత్తార్ రియాల్స్, 05 %-%న్యూజిలాండ్ డాలర్లు, 500 %-% సౌత్ ఆఫ్రికా రాండ్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 31లోపు ఇది చేయకపోతే మీ డబ్బులు పోయినట్టే


హైదరాబాద్ , డిసెంబర్ 23, 2025 , మనగళండిసెంబర్ 31 సమీపిస్తోంది. ఇంకో కొన్ని రోజుల్లో ఈ ఏడాది ముగియనుంది. సంవత్సరం ముగిసేలోపు ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కొన్ని కీలక గడువులు ముగియబోతున్నాయి. ఈ లోపు అవసరమైన పనులు చేయకపోతే నేరుగా ఆర్థిక నష్టం ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉద్యోగులు, వ్యాపారులు ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడానికి డిసెంబర్ 31 చివరి తేదీ. ఈ గడువు లోపు రిటర్నులు దాఖలు చేయకపోతే, మీరు ఇప్పటికే కట్టిన పన్ను నుంచి రావాల్సిన వాపసు మొత్తాన్ని పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉంది. ఆ డబ్బులు తిరిగి మీకు అందకుండా ప్రభుత్వ ఖజానాకే వెళ్లిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.

# కోడుమూరు పురవీధుల గుండా వైభవంగా జరిగిన మంత్రాలయం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులు స్వామిజీ ఊరేగింపు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం ధర్మపురి క్షేత్రంలో వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయానికి డిసెంబర్ 24వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులు స్వామిజీ విచ్చేశారు వారిని ఆలయ కమిటీ వారు మరియు గ్రామ పెద్దలు బ్రాహ్మణ సంఘ సభ్యులు కుంభ స్వాగతం పలికారు వారిని కొత్త బస్టాండ్ దగ్గర గల స్థానిక శ్రీ వాసవి కళ్యాణ మండపం లోపలికి ఆహ్వానించి సత్కరించారు ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఏడు గుర్రాల రథం పై స్థానిక కళ్యాణ నుండి కోడుమూరు పురవీధుల గుండా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వరకు ఊరేగింపుగా రంగా రంగా వైభవంగా తీసుకొచ్చారు ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయానికి చేరుకున్న మంత్రాలయ పీఠాధిపతులు స్వామి వారు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆ తర్వాత ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన సభలో పాల్గొని అక్కడికొచ్చిన భక్తులందరికీ హిందూ ధార్మిక ప్రవచనాలు మన హిందూ జీవన విధానం గురించి ఈ సందర్భంగా వారు తెలియజేశారు అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామి వారు మొక్కలు నాటారు



అనంతరం స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులంతా శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దర్శించి మంత్రాలయం శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థ శ్రీపాదులు స్వామిజీ వారి దర్శించి వారి ఇరువురు ఆశీస్సులు పొంది ఆలయ కమిటీ వారి ఏర్పాటు చేసిన అల్పాహార విందు స్వీకరించారు ఈ ఊరేగింపు కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా



బందబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోడుమూరు అన్ని వర్గాల నాయకులు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు కోడుమూరు పుర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా సెమీ క్రిష్టమస్ వేడుకలు





మనగళం, కర్నూలు సిటీ : నగరంలోని అంబేద్కర్ భవన్లో ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు రెడ్డి పోగు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిష్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా, దైవ ప్రసంగికులు బిఏ ప్రసాదరావు ,గుడిపల్లి సురేంద్ర, రోషిగారి ప్రకాశ మాదిగ, నాయకల్లు సోమసుందరం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముందస్తు క్రిస్మస్ వేడుకల పండుగ ప్రారంభం కావడం అభినందనీయమని చెప్పారు. ప్రతి సంవత్సరం అంబేద్కర్ భవన్లో క్రీస్తు జయంతి వేడుకలను నిర్వహిస్తున్న రాజ్ కుమార్ ను అభినందించారు. కర్నూలు నగరంలో కుల మతాలకతీతంగా అందరిని సమాన దృష్టితో చూస్తూ ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం మే 16వ తేదీ తన పుట్టిన రోజు సందర్భంగా కుల మతాలకతీతంగా సామూహిక వివాహాలు జరిపించడంతోపాటు ఒక్కొక్క జంటకు లక్ష రూపాయలను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కర్నూలు నగరంలో తాను అన్ని సామాజిక వర్గాలతో కలిసిమెలిసి ఉంటానని, అయితే ఎన్నికల సమయంలో మాత్రం కొందరు పనిగట్టుకొని తనను వేరు చేసే ప్రయత్నం చేస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరు గమనించాలని సూచించారు. నగరంలో అన్ని సామాజిక వర్గాలతో పాటు క్రిస్టియన్ సామాజిక వర్గానికి తాను ఎంతో సేవ చేశారని వివరించారు. ఇందులో భాగంగానే తాండ్రపాడు, పంచలింగాల ,గొందిపర్ల, గార్గేయపురం, స్టాంటాన్ పురం తోపాటు వివిధ గ్రామాలలో చర్చిల నిర్మాణం జరిపినట్లు తెలియజేశారు. అలాగే నగరంలోని క్రిస్టియన్ లో కి సంబంధించిన స్థలంలో బైబిల్ రూమ్ నిర్మించి ఇస్తారని తాను ముందుకు వస్తే , ఎందుకు కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారని తెలియజేశారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా అన్ని సామాజిక వర్గాలు సమాన హక్కులతో జీవించే విధానం మన దేశంలో మాత్రమే ఉందని తెలియజేశారు. క్రిస్టియన్లు ఇటలీకి వెళ్లాలన్న, ముస్లింలు పాకిస్తాన్ కి వెళ్లాలన్న ఆ దేశంలో అడుగుపెట్టనిచ్చే పరిస్థితులు లేవన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని తెలిపారు. పాకిస్తాన్, బంగ్లాదేశ్ బ,లుచిస్తాన్ లాంటి దేశాలలో ప్రజలు ఒకరినొకరు చంపుకునే భయానక పరిస్థితులు ఉన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. మనదేశంలో ఎన్ని సామాజిక వర్గాలు ఉన్నా అందరూ ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని తెలియజేశారు. ఈ దేశంలో హిందువులను గురించి క్రిస్టియన్లు భయపడాల్సిన అవసరమే లేదని ఆయన వివరించారు. మనదేశంలో క్రిస్టియన్, ముస్లిం ,సిక్కులు ,జైన్లు వంటి సామాజిక వర్గాలకు రాజ్యాంగపరంగా సమాన హక్కులు ఉన్నాయని వివరించారు. ఎన్నికల సమయంలో ప్రజలు కుల మతాలను చూసి కాకుండా మంచి చేసే వారిని గుర్తించి ఓటు వేసి గెలిపిస్తే అంతా మంచి జరుగుతుందని వివరించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే ఉండాలని తర్వాత వాటిని మరిచిపోవాలని సూచించారు. క్రిస్టియన్ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ తెలియజేశారు. అనంతరం ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు రెడ్డిపోగు రాజకుమార్ తదితరులు మాట్లాడుతూ కర్నూల్ నగరంలో కులమతాలకు రాజకీయాలకు అతీతంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా క్రిస్టియన్ సామాజిక వర్గానికి సంబంధించి ఆయన ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారని వివరించారు. కర్నూల్ నగరంలో మదర్ తెరిసా, బాబు జగ్జీవన్ రామ్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే వంటి మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారని వివరించారు. అలాగే అంబేద్కర్ భవన్ తో పాటు పలు ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్ల నిర్మాణాలను చేపట్టారని వివరించారు.

## ఉపాధి హామీలో రూ. 2లక్షల అవినీతి

- మండలంలో ఉపాధి హామీ కింద రూ.9కోట్ల 66లక్షల పని చేయని వారికి పేమెంట్లు
- కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా సోషల్ ఆడిట్
- రికవరీకి ఆదేశించిన అడిషనల్ పీడీ



మన గలము కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రెండు లక్షల రూపాయల అవినీతి జరిగిందని సోషల్ ఆడిట్ అధికారులు తేల్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సోషల్ ఆడిట్ పై బహిరంగ విచారణ జరిపారు గ్రామాల్లో పేద కూలీలకు ఇది వరంగా వరగనించబడితే దీనిని సీనియర్ మేటీలు జూనియర్ మేటీలు మధ్య సంబంధాలు కొనసాగించుకుంటూ అన్ని తానై నడిపిస్తున్నారని ఆయా గ్రామ వాసులు వాపోతున్నారు. ఈ సోషల్ ఆడిట్ కు డ్వామా అడిషనల్ పీడీ మాధవి లత, కోడుమూరు జెడ్పిటిసి సభ్యులు బి.రఘునాథరెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి షాకిన్ బేగం, పద్మావతి, స్టేట్ రిసోర్స్ పర్సన్ శాంతప్ప హాజరయ్యారు. మండలంలోని గ్రామాల వారిగా ఆడిటు బృందం సేకరించిన ఉపాధి హామీ పని, కూలీలు, పేమెంట్లు వివరాలను బహిరంగ సభలో చదివి వినిపించారు. మండలంలో దాదాపు రూ.9 కోట్ల 66 లక్షల పనులు జరిగాయని అయితే కేవలం రెండు లక్షలు మాత్రమే అవినీతి జరిగిందని ఆడిట్ అధికారులు తేల్చారు. దీనిపై కొండను తవ్వి ఎలుకను పట్టారు అనే చందంగా ఆడిట్ అధికారులు ఆడిట్ చేశారని ప్రజలు పెదవి విరుస్తున్నారు.అయితే మండలంలోని వెంకటగిరి, ముడుమలగుర్తి గ్రామాలలో జరిగిన ఉపాధి పనుల్లో భారీ అవీనీతి జరిగిందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామంలో లేని వారి పేర్ల మీద పనికి వెళ్ళని వారి పేర్ల మీద పేమెంట్లు చేశారని అడిషనల్ పీడీ మాధవి లతకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అడిషనల్ పీడీ మాధవి లత హామీ ఇచ్చారు. కొంతమంది గ్రామస్తులు తాము పనికి వెళ్లలేదని అయినా తమకు పని చేసినట్లు అకౌంట్ లో డబ్బులు పడ్డాయని బహిరంగ విచారణలో తెలిపారు. దీనిపై అధికారులు ఆశ్చర్యము వ్యక్తం చేస్తూ ఏపీవో టెక్నికల్ అసిస్టెంట్ లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మోదిన్ భాష, ఈసీ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ - శాంతుల పర్వదినానికి ముందురోజు...

మనగళం, : డిసెంబర్ 25న జరుపుకునే క్రిస్మస్ పండుగకు ముందురోజైన డిసెంబర్ 24ను ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ ఈవ్‌గా అత్యంత భక్తిశ్రద్ధలతో పాటిస్తారు. ఇది కేవలం ఒక పండుగకు ముందు రోజు మాత్రమే కాదుబీ మానవ హృదయాలను ప్రేమ, శాంతి, కరుణతో నింపే పవిత్రమైన సందర్భం. యేసు క్రీస్తు జననాన్ని స్వాగతించే ఈ రోజు, ఆశలతో నిండిన రేపటిని ఎదురుచూసే ఒక ఆధ్యాత్మిక సంధికాలంలా భావిస్తారు. చీకటిలో వెలుగును వెతుక్కునే మానవుడికి, నమ్మకం అనే దీపాన్ని వెలిగించే రోజుగా క్రిస్మస్ ఈవ్ నిలుస్తుంది.

క్రైస్తవ విశ్వాసంలో క్రిస్మస్ ఈవ్‌కు అత్యంత ప్రత్యేక స్థానం ఉంది. ఈ రోజున చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు, కాండిల్ లైట్ సేవలు నిర్వహిస్తూ యేసు క్రీస్తు జనన ఘడియలను స్మరించుకుంటారు. అర్ధరాత్రి ప్రార్థనలకు ముందు నుంచే చర్చిల పరిసరాలు భక్తితో నిండిపోతాయి. కొవ్వొత్తుల వెలుగులో వినిపించే కీర్తనలు, ప్రార్థనల మధ్య విశ్వాసుల మనసులు ప్రశాంతతను పొందుతాయి. ఈ వెలుగు కేవలం కొవ్వొత్తి వెలుగు మాత్రమే కాదుబీ ద్వేషం, అజ్ఞానం, నిరాశలను తొలగించే ఆశ యొక్క ప్రతీకగా భావిస్తారు.

క్రిస్మస్ ఈవ్ కుటుంబ అనుబంధాలకు మరింత బలాన్ని ఇస్తుంది. రోజువారీ జీవితంలో పని ఒత్తిళ్లు, బాధ్యతల మధ్య దూరమైన కుటుంబ సభ్యులు ఈ రోజు ఒకే చోట చేరి పండుగ వాతావరణాన్ని పంచుకుంటారు. ఇళ్లను అలంకరించడం, క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేయడం, పండుగ వంటకాలు సిద్ధం చేయడం వంటి పనులు కుటుంబ సభ్యులను మరింత దగ్గర చేస్తాయి. చిన్నారుల ఉత్సాహం, వారి కళ్లలో కనిపించే ఆనందం ఈ పండుగకు అసలైన అందాన్ని తీసుకువస్తుంది. పెద్దలు ఆశీర్వచనాలు ఇస్తూ, కుటుంబ విలువల ప్రాముఖ్యతను గుర్తు చేస్తారు.

సేవా భావం క్రిస్మస్ ఈవ్‌కు మరో ముఖ్యమైన గుర్తింపు. ఈ రోజున అనేక చోట్ల పేదలకు భోజనం పంపిణీ, అవసరమైన వారికి దుస్తుల పంపిణీ, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతరుల కష్టాలను తమవిగా భావించి చేయూతనివ్వడమే నిజమైన క్రిస్మస్ ఆనందమనే భావన ఈ రోజు మరింత బలంగా వ్యక్తమవుతుంది. సంపద, హోదా కంటే మానవత్వమే గొప్పదన్న సందేశం క్రిస్మస్ ఈవ్ ద్వారా సమాజానికి చేరుతుంది.




మత పరిమితులను దాటి మానవత్వాన్ని ముందుకు తెచ్చే సందేశం క్రిస్మస్ ఈవ్ యొక్క అసలైన సారాంశం. ఒకే దేవుడిని నమ్మే విధానాలు వేరైనా, ప్రేమ, శాంతి అనే విలువలు అందరికీ ఒకటేనని ఈ రోజు గుర్తు చేస్తుంది. ద్వేషం, విభేదాలు, హింసతో నిండిన ఈ ప్రపంచంలో శాంతియుత సహజీవనం ఎంత అవసరమో క్రిస్మస్ ఈవ్ మనసులను తాకేలా చెబుతుంది. పరస్పర గౌరవం, సహనం, సహకారం వంటి విలువలను జీవితంలో ఆచరించాల్సిన అవసరాన్ని బలంగా గుర్తు చేస్తుంది. మొత్తానికి, క్రిస్మస్ ఈవ్ ఒక పండుగకు ముందు రోజు మాత్రమే కాదుబీ మనసులను శుద్ధి చేసుకుని, ఆశలతో రేపటిని స్వాగతించేందుకు సిద్ధమయ్యే పవిత్రమైన రాత్రి. ప్రేమను పంచుకోవడం, శాంతిని కోరుకోవడం, మానవత్వాన్ని నిలబెట్టుకోవడం అనే బోధను మన జీవితాలకు అందించే ప్రత్యేక సందర్భంగా క్రిస్మస్ ఈవ్ నిలుస్తుంది.

# సంవత్సరాంత సందిగ్ధంలో వెలుగు – సందర్భాత్మక ప్రాముఖ్యత

సంవత్సరాంతానికి చేరువయ్యే ఈ రోజు ఆధ్యాత్మికంగా, సామాజికంగా విశేష ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. ఒకవైపు పండుగల ఉత్సాహం, మరోవైపు హక్కులు బాధ్యతలపై అవగాహన ఈ రెండు ప్రవాహాలు కలిసే ఈ రోజు సమాజానికి ఒక ఆత్మపరిశీలన క్షణాన్ని అందిస్తుంది. వేగంగా పరుగులు తీస్తున్న కాలంలో కొద్దిసేపు ఆగి, మన జీవన విలువలను తిరిగి తూకం వేసుకునే అవకాశం ఈ రోజున లభిస్తుంది.

పండుగ వాతావరణం మనసుల్లో ఆనందాన్ని నింపుతూనే, ఆధ్యాత్మిక శాంతిని ప్రసాదిస్తుంది. ఇళ్లు వెలుగులతో నిండిపోతాయి, కుటుంబాలు ఒక్కటవుతాయి, సంబంధాలు మళ్లీ బలపడతాయి. ఈ ఉత్సవాలు మనిషిలోని సున్నితమైన భావాలను వెలికి తీస్తాయి పంచుకోవడం, క్షమించడం, సహనంతో ముందుకు సాగడం వంటి గుణాలు ఈ రోజున మరింత స్పష్టంగా కనిపిస్తాయి. పండుగల ద్వారా సమాజం ఒకటవుతుందన్న భావన బలపడుతుంది. అదే సమయంలో హక్కులపై అవగాహన అనే మరో ముఖ్యమైన కోణం ఈ రోజుకు ప్రత్యేకతను ఇస్తుంది. వినియోగదారుడిగా, పౌరుడిగా మనకు ఉన్న హక్కులు ఏవీ? వాటిని ఎలా వినియోగించుకోవాలి? వాటితో పాటు మన బాధ్యతలు ఏమిటి? అనే ప్రశ్నలు మన ముందుకు వస్తాయి. హక్కులు తెలుసుకోవడం మాత్రమే కాదు, వాటిని న్యాయంగా వినియోగించుకోవడం ద్వారా సమాజంలో సమతుల్యతను కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఈ రోజు గుర్తు చేస్తుంది.

ఈ రెండు భావప్రవాహాలు పండుగల ఆనందం, హక్కులపై చైతన్యం కలిసినప్పుడు మనుషుల్లో బాధ్యతాభావం పెరుగుతుంది. ఆనందం స్వార్థంగా మారకుండా, ఇతరుల పట్ల సానుభూతిగా మారే దిశగా మనసులను నడిపిస్తుంది. పేదల పట్ల చేయూత, అవసరమైన వారికి సహాయం, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం ఇవి ఈ రోజున మరింత బలంగా వ్యక్తమవుతాయి. ఇదే మానవత్వానికి అసలైన అర్థం. సామాజికంగా చూస్తే, ఈ రోజు సమాజానికి ఒక సందేశాన్ని ఇస్తుంది. ఉత్సవాలు మనలను దగ్గర చేస్తాయి, అవగాహన మనలను బలంగా నిలబెడుతుంది. ఒకటి లేకపోతే మరొకటి అసంపూర్ణం. ఆనందం ఉంటే సరిపోదుబీ అది బాధ్యతతో కలిసి ఉండాలి. హక్కులు ఉంటే సరిపోదుబీ వాటిని న్యాయంగా వినియోగించాలి. ఈ సమతుల్యతే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది.

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.